క్లుప్తంగా

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి



మాట్లాడుతున్న రాములు

తుంగతుర్తి : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపుకోసం కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండగాని రాములు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దేవునిగుట్టతండాలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి ఎంపీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ సర్పంచ్ ఈరోజీ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి



మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

మద్దిరాల : భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గోరెంట్ల గ్రామంలో మాజీ ఎంపీటీసీ పాల్వాయి కవిత అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేళ్ల బీజేపీ పాలనలో నిత్యావసర ధరలను విపరీతంగా పెంచి పేదలకు అన్యాయం చేశారని అన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎండీ జహంగీర్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కల్లెపల్లి భాస్కర్, పోలోజు సైదులు, నారాయణ, మల్లారెడ్డి, నాగయ్య, బ్రహ్మయ్య, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలి



ఐకేపీ కేంద్రంలో వరి ధాన్యం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : రైతులు పండించిన వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని రామన్నగూడెం తండాలోని ఐకేపీ కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, నరేష్, యాదగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో ఆదివారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 150 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలను వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. అర్జున్, వీఎల్ఓ కేఎస్ఎస్.పద్మ, సిబ్బంది యాదగిరి, యాకయ్య, గోపాలమిత్రలు ఆల్దాస్ లింగయ్య, సూరారపు అర్జున్, కుంభం సురేందర్, రైతులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు

మునగాల : శాంతి భద్రతల రక్షణకు ప్రజలు సహకరించాలని, విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మునగాల, తాడువాయి, ఆకుపాముల గ్రామాల్లో కేంద్ర పారామిలిటరీ దళాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి ఆయా గ్రామాలకు చెందిన రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది లక్ష్మణ్, రాంబాబు పాల్గొన్నారు.



మునగాలలో పారామిలిటరీ దళాలతో కవాతు నిర్వహిస్తున్న సీఐ, ఎస్ఐ

ఘనంగా అంబేడ్కర్ జయంతి

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తదితరులు



సూర్యాపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, తదితరులు



పెన్‌పహాడ్ : అనాజిపురంలో నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు



తుంగతుర్తిలో నివాళులర్పిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తదితరులు



తిరుమలగిరిలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, సామేల్, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి



సూర్యాపేట టౌన్ : డీటీఎఫ్ ఆధ్వర్యంలో..



సూర్యాపేట టౌన్ : టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో..



చివ్వెంల : బి.చందుపట్లలో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఆర్డీఆర్



చివ్వెంల : జిల్లా కోర్టులో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న న్యాయవాదులు



దురాజ్‌పల్లి : నివాళులర్పిస్తున్న నాయకులు



తుంగతుర్తిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



నూతనకల్ : చిల్పకుంట్లలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మల్లు లక్ష్మి, తదితరులు



అర్వపల్లి వైజంక్షన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నాగారంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



మద్దిరాలలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ముక్కాల అవిలమల్లు



ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాలనీవాసులు



తిరుమలగిరిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాల మహానాడు నాయకులు



అర్వపల్లి : పర్సాయపల్లిలో..



దురాజ్‌పల్లి : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మల్లు నాగార్జునరెడ్డి, తదితరులు



సూర్యాపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు



మద్దిరాలలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



నాగారంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీఓ ధార శ్రీనివాస్, సిబ్బంది



పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధికారులు

అర్వపల్లి దేవాలయంలో కాంగ్రెస్ నేతల పూజలు



పూజలు చేస్తున్న దామోదర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు

అర్వపల్లి : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ఆదివారం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, కొప్పుల వేణారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాలలక్ష్మి, టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ర్యాలీ నిర్వహించారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీ తేవాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, శిగ నసీర్‌గౌడ్, సామ అభిషేక్‌రెడ్డి, గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పాశం యాదవరెడ్డి, దాసరి సోమయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొరపిడత అవిలయ్య, బైరబోయిన మహరాజు, సైదులు, జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, మేకల రాంబాబు, కోటి ప్రసాద్ పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నాగారం : ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువత ప్రజా సేవలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలక్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు నాతి వీరమల్లు గౌడ్, గట్టు లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి పలువురి నివాళులు

సూర్యాపేటటౌన్ : పీఆర్‌టీయూ టీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి సతీమణి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సరిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆదివారం జిల్లా కేంద్రంలో పలువురు నాయకులు ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తదితరులు ఉన్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం చెన్నకేశవరెడ్డి, జ్యోతుల చంద్రశేఖర్, బొల్లికొండ కోటయ్య, ఫణికుమార్, తంగెళ్ల జితేందర్ రెడ్డి, కోమటిరెడ్డి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ, తొండ, బండ్లపల్లితో పాటు వివిధ గ్రామాల నుంచి ఆయా పార్టీల నాయకులు ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వై.నరేష్, జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్ రెడ్డి, ఎండీ.ఖలీం, లక్ష్మయ్య, ఎం.శాతవాహనరావు, రామాంజయ్య పాల్గొన్నారు.

నాగారం : ఫణిగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్ర యాదగిరి ఆదివారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి నర్సింహారెడ్డి, రామయ్య, అశోక్‌రెడ్డి, కర్ణాకర్, భాను, జాన్‌వెస్లీ, తొడుసు లింగయ్య, శేఖర్‌రెడ్డి, సోమయ్య, భాస్కర్, ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

నిధులు మంజూరు

నడిగూడెం : మండల కేంద్రం నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మందడినర్సయ్యగూడెం వరకు డబుల్ రహదారి నిర్మాణానికి రోడ్లు, భవనాల శాఖ నుంచి రూ.20 కోట్లు మంజూరైనట్లు ఆ శాఖ ఏఈ బుడిగం సత్యనారాయణ తెలిపారు. ఆదివారం నడిగూడెం నుంచి మందడినర్సయ్యగూడెం వరకు చేపట్టిన సర్వే పనులను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. గతంలో మొదటి దఫాగా మునగాల మండలం బరాఖత్‌గూడెం నుంచి కృష్ణానగర్ మీదుగా నడిగూడెం వరకు ఆరు కిలోమీటర్ల వరకు డబుల్ రహదారి నిర్మించినట్లు తెలిపారు. రెండో దఫాగా నడిగూడెం నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మందడినర్సయ్యగూడెం వరకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ డబుల్ రహదారి నిర్మాణం పనులు సర్వే అనంతరం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

జార్జిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో జార్జిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నూతనకల్ : పేద ప్రజల పక్షాన తన ఊపిరి ఉన్నంత వరకు పోరాడిన పీడీఎస్‌యూ వ్యవస్థాపక అధ్యక్షుడు జార్జిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. జార్జిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని గునగంటి సత్యనారాయన విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు, ఉప్పుల మణికుమార్, గంటా కార్తీక్, కూసు వెంకన్న, మూరగుండ్ల మధు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దురాజ్‌పల్లి : విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా జార్జి రెడ్డి స్ఫూర్తితో నేటి యువత పోరాటాలకు సిద్ధం కావాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్ కుమార్ అన్నారు. జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని విక్రమ్ భవన్‌లో నిర్వహించిన ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ మాజీ జిల్లా అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గోగుల వీరబాబు, నాయకులు కిషోర్, విష్ణు, వివేక్, బాబు, గోపి, హుస్సేన్ పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఆదివారం పీడీఎస్‌యూ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత జార్జిరెడ్డి 52వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థి సంఘం నాయకులు బొడ్డు శంకర్, ఊర సంపత్‌కుమార్, చామకూరి నర్సయ్య, షేక్ ఇక్బాల్ ఉన్నారు.

ఉత్సవమూర్తుల ప్రతిష్ఠ మహోత్సవాలు



ఆత్మకూరులో ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు

ఆత్మకూరు (ఎస్) : మండల కేంద్రంలోని దాసాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత సమేత ఉత్సవమూర్తుల ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సుస్తివాచనం, శ్రీ విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అగ్నిముఖం, మూర్తి కుంభ అవగాహన, పంచగవ్య జల ధాన్య ఛాయ పుష్ప ఫల ఆదివాసము, మంగళశాసనం చేపట్టారు. అనంతరం తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించారు. ఈ నెల 17న ఉదయం 11 గంటలకు శ్రీ సీతారామ కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.